## వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్, హత్నూర పోలీస్ స్టేషన్‌ల తనిఖీ






బుధవారం 24 జూన్ 2026 పేజీలు : 8

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్‌ఏలకు అవగాహన, శిక్షణ శిబిరం



### ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : మంత్రి దామోదర్ రాజనర్సింహ




**అందోలు, జూన్ 23, (ప్రజాజ్యోతి):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్‌ఎ) లు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంగుపేట చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించిన అందోల్ నియోజకవర్గ బీఎల్‌ఏల అవగాహన, శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర - మిగతా3లో

## సిగాచి బాధితులకు పూర్తి నష్టపరిహారం ఎప్పుడిస్తారు?

### ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ,ఆదర్శ్ రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్

### జూన్ 30న ఇస్నాపూర్‌లో సంస్మరణ సభ.. సభకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరు




## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు డిమాండ్ చేశారు. సంగారెడ్డి పట్టణంలోని రెవెన్యూ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సర్వసభ్య సమావేశంలో వారు అధ్యక్షత వహించి మాట్లాడారు. అనాదిగా అసమానతలు ఎదుర్కొంటున్న నాయి బ్రాహ్మణుల ఉన్నతి కోసం రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి - మిగతా3లో

## జహీరాబాద్ పార్లమెంట్ బీఎస్పీ ఇంచార్జిగా

# పీపడ్‌పల్లి మోహన్ నియామకం

**రాయికోడ్ జూన్ 23 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జిగా పీపడ్‌పల్లి మోహన్‌ను నియమించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ షేకర్ నియామక పత్రాన్ని అందజేశారు. నియామకానంతరం మోహన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అన్ని బహుజన శక్తులను కమిటీల రూపంలో ఏకం చేసి బహుజన రాజ్యాధికార సాధనకు కృషి చేస్తానన్నారు.మంజీరా నది ఒడ్డున ఉన్న మారుమూల ప్రాంతంలో జన్మించిన తనను పార్టీ మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి తీసుకువచ్చి,జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జిగా అవకాశం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా, కాన్షిరామ్ చూపిన మార్గంలో నడుస్తూ, మాయావతి ఆదేశాలు, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ షేకర్



సూచనల మేరకు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతానని చెప్పారు.రాబోయే రోజుల్లో బహుజనులను మరింతగా ఏకం చేసి తెలంగాణలో బీఎస్పీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ "రాజ్యాధికారమే నా అంతిమ లక్ష్యం" అని మోహన్ పేర్కొన్నారు.

# వేద విద్య ప్రవేశ పరీక్షకు విశేష స్పందన..!





**తొలి విడతలో 68 మంది విద్యార్థుల హాజరు**

**త్వరలో రెండో విడత పరీక్ష**

**జహీరాబాద్, జూన్ 23(ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ వేద పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ప్రవేశాల కోసం నిర్వహించిన తొలి విడత మౌఖిక పరీక్ష మంగళవారం విజయ వంతంగా జరిగింది.పరీక్షలకు వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 98 మంది దరఖాస్తు చేసుకోగా మంగళవారం నిర్వహించిన మౌఖిక పరీక్షకు తెలుగు మంచిర్యాల, బెల్లంపల్లి, హైదరాబాద్, నారాయణఖేడ్, కరీంనగర్, కల్వకుర్తి, పెద్దపల్లి, నిర్మల్, వికారాబాద్, కామారెడ్డి, ఆమనగల్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, గిరవెల్లి, నిర్మల్, జహీరాబాద్ తో పాటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 68 విద్యార్థులు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. వేద విద్యపై ఆసక్తి కలిగిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమని ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. త్వరలోనే మరో విడత మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఈ పరీక్షలు రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి, పర్యవేక్షణలో జరిగింది. అన్ని వర్ణాల వారు వేద విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియో గించు కోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8639258008, 9177259329 లేదా నంబర్లలో సంప్రదించ వచ్చని తెలిపారు.

## సిగాచి బాధితులకు పూర్తి నష్టపరిహారం ఎప్పుడిస్తారు?

**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)**

సిగాచి పరిశ్రమ ప్రమాద బాధితులకు ప్రభుత్వం ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదని, పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు మండల ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఇస్నాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిగాచి పరిశ్రమలో జరిగిన విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, తీవ్రంగా గాయపడిన కార్మికులకు ఇప్పటివరకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలు, మెరుగైన వైద్యం కోసం నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగి చాలా కాలం గడిచినా పలువురు బాధిత కుటుంబాలు ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, గాయపడిన కార్మికులు ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి మృతుల కుటుంబాలకు ప్రకటించిన హామీలను అమలు చేయడంతో పాటు, బాధితులకు పూర్తి నష్టపరిహారం, దీర్ఘకాలిక వైద్య సహాయం, ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు జూన్ 30న ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని బీపీఎల్ చౌరస్తాలో సిగాచి బాధితులతో కలిసి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతారని, బాధిత కుటుంబాలు, కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీకాంత్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్ లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రైతుల ముంగిటకే నాణ్యమైన విత్తనాలు**

**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 23:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతుల ముంగిటకే నాణ్యమైన విత్తనాలను తీసుకువచ్చి పంపిణీ చేస్తున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని ఆకుల లింగాపూర్ గ్రామ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళాలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలను నేరుగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విత్తన మేళాలను నిర్వహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ వ్యవసాయ అధికారి నూతన్ కుమార్, గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహెర్ అలీ, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాజ్, సర్పంచ్ సర్దార్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆకుల లింగాపూర్ పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిసాన్ సీడ్ మేళా ప్రారంభం



**రాయికోడ్ జూన్ 23 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు రాయికోడ్ మరియు హుల్గేరా రైతు వేదికలలో కిసాన్ సీడ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల ప్రాముఖ్యత, సరైన విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి విధానాలు,అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు.నాణ్యమైన విత్తనం మంచి పంటకు పునాది అని, ధృవీకరించిన విత్తనాల వినియోగం ద్వారా దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సారిక గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలను ఉపయోగించడం ద్వారా పంటల ఉత్పాదకత పెరగడంతో పాటు నష్టాలను తగ్గించు కోవచ్చని తెలిపారు. రైతులు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ శాస్త్రీయ సాగు విధానాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిలేష్, మమత, శివకుమార్, కల్పన, సంగమేష్, దీపిక పాల్గొని రైతులకు పంటల నిర్వహణ, విత్తనాల సంరక్షణ, చీడపీడల నివారణ తదితర అంశాలపై సూచనలు అందించారు. కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన పొందారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక అధికారిణి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు సమీక్ష




**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 23:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను సమగ్రంగా విశ్లేషించి వాటి పరిష్కారానికి జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని జిల్లాకు ప్రత్యేక అధికారిణిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. క్రిస్టినా జడ్ చోంగ్తు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలు, పురోగతిపై ప్రత్యేక అధికారిణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా. క్రిస్టినా జడ్ చోంగ్తు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా అమలు చేసి విజయవంతం చేసినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు, ప్రజల నుంచి వచ్చిన స్పందన తదితర అంశాలపై శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతుల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టవచ్చో సమగ్రంగా విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అమలు సందర్భంగా చేపట్టిన వినూత్న కార్యక్రమాలు (ఇన్నోవేషన్లు) మంచి ఫలితాలు సాధించి ఉంటే వాటిని జిల్లాలో నిరంతరంగా కొనసాగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రత్యేకించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచిన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల చేరువను మెరుగుపరిచిన చర్యలు, ప్రజల నుంచి విశేష ఆదరణ పొందిన కార్యక్రమాలను గుర్తించి భవిష్యత్తులో మరింత విస్తృతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో పనిచేసిన అధికారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించి మరింత మెరుగైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల సందర్భంగా వివిధ శాఖలకు ప్రజలు చేసిన విజ్ఞప్తులను అధ్యయనం చేసి, వాటిని శాఖల స్థాయిలోనే పరిష్కరించగలమా, ఇతర శాఖల సమన్వయం అవసరమా లేదా ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక చర్యలు అవసరమా అనే అంశాలపై దృష్టి సారించి జిల్లా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను మూడు విభాగాలుగా వర్గీకరించామని తెలిపారు. శాఖల అధికారులు గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పరిష్కరించగల అంశాలపై వెంటనే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడం, మెరుగైన సౌకర్యాలు అందించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్‌ఏలకు అవగాహన, శిక్షణ శిబిరం

-మొదటిపేజీ తరువాయి

వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై బూత్ స్థాయి నాయకులకు, ఏజెంట్లకు మార్గనిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా వెలుపల ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా చూడటం అందరి బాధ్యత అని అన్నారు. కొత్తగా అర్హత పొందిన యువత, మహిళలు, వలస వెళ్లి తిరిగి వచ్చిన వారు, ఇతర అర్హులైన వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. అలాగే జాబితాలోని తప్పులు, డూప్లికేట్ నమోదులు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఉద్దేశం ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితమైనదిగా, పారదర్శకమైనదిగా రూపొందించడమేనని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఎన్నికల సంఘం చేపట్టే కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. బూత్ స్థాయి కార్యకర్తలు ప్రజలతో నేరుగా మమేకమై ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్ల జాబితా సక్రమ నిర్వహణ కీలకమని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం

ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, జూన్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** ఇటీవల జరిగిన జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి చెందిన 18 వార్డు నసీర్, 21 వార్డు సిఫలియ - శ్యామ, 22 వార్డు ముర్తుజా ఓడిపోవడం జరిగింది. శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మంగళవారం వారి నివాసాలకు చేరుకొని, ప్రత్యేకంగా సమావేశమై, వారి సమస్యలు తెలుసుకుని, పార్టీ ఎల్లప్పుడూ వారితోనే ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోట ములు సహజం. ఓటమి ఒక పాఠం మాత్రమే అని, ఓటమితో అలసట వద్దు అని అన్నారు. అనంతరం వార్డులో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తో పాటుగా మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




-మొదటిపేజీ తరువాయి

చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. దేవాలయాలలో సేవలందిస్తున్న నాయి బ్రాహ్మణులను గుర్తించి దేవాలయ కమిటీలల్లో నాయి సంఘీయులను డైరెక్టర్ గా నియమించాలని సూచించారు. సమాజంలోని ప్రజల ఆరోగ్యం పరిశుభ్రతలో నాయి బ్రాహ్మణుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రాచీన కాలం నుండి క్షౌరవృత్తి చేస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న ఘనత నాయి బ్రాహ్మణులకు దక్కుతుందన్నారు. నేడు కార్పొరేట్ సంస్థలు క్షౌరవృత్తి అవుట్లెట్లను ఏర్పాటు చేస్తూ నాయి బ్రాహ్మణుల జీవనోపాధిని దెబ్బతీయడం తగదని విమర్శించారు. ప్రభుత్వంలోని పెద్దలు ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా నాయి బ్రాహ్మణులే క్షౌరవృత్తి చేపట్టేలా నిబంధనలు రూపొందించాలని కోరారు. క్షౌరవృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా నాయి బ్రాహ్మణ పురుషులకు, మహిళలకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కార్యనిర్వాహక అధ్యక్షులు సాయినాథ్, యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మురళి, స్వాగత్ ప్రభు, పెంటయ్య, హనుమంతు, సాయి కిరణ్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్, సత్యనారాయణ, మహిళ కమిటీ సభ్యులు సుధామణి, పద్మావతి, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్, హత్నూర పోలీస్ స్టేషన్‌ల తనిఖీ

ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., డీఐజీ జోన్--ఎ××, జోగులాంబ, ఇన్‌చార్జ్ జోన్--ఎ×, చార్మినార్.

పోలీస్ స్టేషన్ల ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించిన డీఐజీ.

ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని వారిలో భరోసా కల్పించాలని సూచన.

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., డీఐజీ (జోన్--ఎ××, జోగులాంబ, ఇన్‌చార్జ్ జోన్--ఎ×, చార్మినార్) సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్, సీసీఎస్, హత్నూర పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్ కేసులు మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్--2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి అవగాహన పెంపొందించుకొని, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపుతామనే భరోసాను కల్పించాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ప్రతి ఫైల్‌ను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను సమీక్షిస్తూ వాటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పగలు, రాత్రి బీట్ విధుల్లో భాగంగా అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను పాపిలాన్ డివైస్ ద్వారా తనిఖీ చేసి పాత నేరస్తులను గుర్తించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా పరిశ్రమలకు కేంద్రంగా ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఉపాధి కోసం ఇక్కడికి వస్తారని, తద్వారా ఆర్థిక నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అధిక నేరాలు నమోదవుతున్న ప్రాంతాలను క్రైమ్ ప్రోన్ ఏరియాలుగా గుర్తించి, వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎస్.హెచ్.ఓలకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతిరోజూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. పోలీస్ స్టేషన్ల నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్. వెంబడి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్., సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో జొన్నల సొమ్ము జమ: పీఏసీఎస్ చైర్మన్. నరేందర్ రెడ్డి



**కల్హే ర్ /బీబీపేట, జూన్ 23: ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ మండలం పరిదిలోని బీబీపేట పీఏసీఎస్ పరిధిలో జొన్నలు విక్రయించిన రైతులకు మొదటి విడత చెల్లింపులు జమయ్యాయని పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. మొత్తం 125 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.88 లక్షలు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. సుమారు పది లారీల జొన్నల లోడుకు సంబంధించిన సొమ్ము రైతుల ఖాతాల్లో పడిందని పేర్కొన్నారు. మిగిలిన రైతులకు రావలసిన చెల్లింపులను కూడా త్వరితగతిన విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులను కోరినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. దీంతో జొన్నలు విక్రయించిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కల్హేర్: అలా వచ్చింది.. ఇలా బుక్ చేసేశారు. ఒకే గంట వ్యవధిలో యూరియా బస్తాలు ఖాళీ.

**యూరియా అప్ పై అవగాహన లేని రైతులకు నిరాశ.!**



**కల్హే ర్.జూన్ 23.. ప్రజా జ్యోతి** బీబీపేట్ సొసైటీకి వచ్చిన 1,120 యూరియా బస్తాలు గంటల వ్యవధిలోనే పూర్తిగా బుక్ కావడంతో పలువురు రైతులు నిరాశకు గురయ్యారు. డిజిటల్ యాప్‌పై అవగాహన ఉన్న రైతులు స్టాక్ అందుబాటులోకి వచ్చిన వెంటనే యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని యూరియాను పొందగా, యాప్ వినియోగం తెలియని సాధారణ రైతులు మాత్రం ఎరువులు దక్కక ఇబ్బందులు పడుతున్నారు. యూరియా స్టాక్ వచ్చిన సమాచారం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో సొసైటీకి చేరుకున్నప్పటికీ, అప్పటికే మొత్తం స్టాక్ యాప్ ద్వారా బుక్ అయిందని అధికారులు తెలిపినట్లు సమాచారం. దీంతో ఎరువుల కోసం వచ్చిన రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ విధానం వల్ల సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారికే ప్రయోజనం చేకూరుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో యాప్ వినియోగంపై అవగాహన లేని రైతులు నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా మాత్రమే కాకుండా గతంలో అమలు చేసిన విధంగా సొసైటీల వద్ద నేరుగా కూడా యూరియా విక్రయాలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ప్రతి రైతుకు సమాన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఎరువుల పంపిణీలో పారదర్శకతతో పాటు అందరికీ అందుబాటులో ఉండే విధానాన్ని అమలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి



**జహీరాబాద్, జూన్23( ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని హుగ్గెల్లీ గ్రామంలో రైతు వేదికలో మంగళవారం విత్తనాలు మేళ పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి లావణ్యతో కలిసి ప్రారంభించిన హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి. వారు మాట్లాడుతూ.... రైతులకు రెడ్‌అమ్, గ్రీన్రామ్, బ్లాక్తోమ్, సోయాబీన్ విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. హుగ్గెల్లి క్లస్టర్లో రైతులకు ఉచిత మినీ కిట్లను కూడా పంపిణీ చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏఈవో, రైతులు, మహిళా రైతులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు అందచేత.



**కల్హే ర్. 23.జూన్. ప్రజా జ్యోతి** కల్హే ర్ మండల పరిధిలోని లబ్ధిదారురాలు బోయి గడ్డమీది విట్టవక్కుకు ఆమె కుమార్తె వివాహం సందర్భంగా ప్రభుత్వం అందించే కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్హే ర..మండల ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్, వార్డు సభ్యుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారురాలి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వల్ల వివాహ ఖర్చుల భారం కొంత మేర తగ్గుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు విట్టవక్కు ప్రభుత్వం అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యం.

ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు




అల్లాదుర్గం జూన్ 23 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం. విద్యతోనే సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు అన్నారు. మండల పరిధిలోని పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ముస్లాపూర్ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం సన్మానించారు. ఇదే పాఠశాలలో విద్య అభ్యసించి మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ త్రిముల్ఘేర్రీ డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తాను చదువుకున్న ఉన్నత పాఠశాలను సందర్శించి, గత విద్యా సంవత్సరంలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విజయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని పూజాశ్రీ, టి. మౌనిక, కిముల్ పీయూష్, సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన రాకేష్‌తో పాటు ప్రాజెక్ట్ టాలెంట్ టెస్ట్‌లో విశేష ప్రతిభ కనబరిచిన పూజ్యశ్రీ, నందిని, వికాస్‌లను ప్రత్యేకంగా సత్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధికి విద్యనే బలమైన పునాది అని మంచి విలువలతో కూడిన విద్య ఆర్థిక స్థితిగతులను మారుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. అలాగే యువతలో పెరుగుతున్న మొబైల్ ఫోన్ వ్యసనం మరియు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొంటూ, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్లు దాటేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే నిర్భయంగా ఉపాధ్యాయులు మరియు ఉన్నతాధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ గారి నాయకత్వాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా డిజిటల్ తరగతి గదులు వంటి ఆధునిక వసతులు విద్యార్థుల అభ్యాసానికి ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్, దయానంద్, సంతోష్ ,గురు శరణం,యాదయ్య, తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎటీఎంకు వచ్చిన డబ్బులు మాయం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్ ప్రాంతంలో పట్టపగలే భారీ చోరీ చోటుచేసుకుంది. ఏటీఎంలో నింపేందుకు తీసుకువచ్చిన సుమారు రూ.17 లక్షల నగదును దుండగులు అపహరించారు. ఈ ఘటన జరిగిన వెంటనే క్యాష్ వ్యాన్ డ్రైవర్ కూడా కనిపించకుండా పోవడంతో, ఇది తెలిసిన వారి పనేనని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.ఓ క్యాష్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి చెందిన సిబ్బంది ఏటీఎంలో నగదు నింపేందుకు వ్యాన్‌లో అక్కడికి చేరుకున్నారు. సిబ్బంది ఏటీఎం కియోస్క్‌లోకి వెళ్లిన సమయంలో, ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి వ్యాన్‌లో ఉన్న నగదు పెట్టెను ఎత్తుకెళ్లారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు





పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; పెద్ద శంకరంపేట్ కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి మహిళలు అమ్మవారికి చక్కటి పుష్పాలతో అందంగా అలంకరించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఒడిబియ్యాన్ని సమర్పించారు. సాయం కాలం బోనాలు కాంతులతో పురవీధుల గుండా ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు బోనాలు అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .విగ్రం వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రం వేణుగోపాల్ గౌడ్, విగ్రం సుభాష్ గౌడ్, విగ్రం గంగాధర్ గౌడ్, విగ్రశీరాజన్ గౌడ్, ఎర్ర పోచ గౌడ్, రాజు గౌడ్, ఎర్ర రవి గౌడ్, ఇస్మాల్ సత్యనారాయణ, విగ్రాం ప్రభాకర్ గౌడ్, విగ్రహం ప్రవీణ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, సతీష్ గౌడ్, జనార్దన్ గౌడ్, ముస్లాపూర్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రేగోడులో విత్తన మేళా ప్రారంభం

రైతులకు సబ్సిడీపై విత్తనాల అందుబాటు



రేగోడు, ప్రజా జ్యోతి జూన్ 23: రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో రేగోడు రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు రేగోడు రైతు వేదికలో విత్తన మేళా కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏడు రకాల సన్నపు వరి విత్తనాలతో పాటు కంది, పెసర, మినుము తదితర పప్పు దినుసుల విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వం సూచించిన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. అలాగే నానో యూరియాను వినియోగించడం ద్వారా ఎరువుల ఖర్చును తగ్గించుకుని డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, ఏఈఓలు, ఎరువుల విక్రయదారులు (ఫర్టిలైజర్ ప్రొప్రైటర్లు) తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా నివాళులర్పించిన

చార్మినార్ అసెంబ్లీ కో-కన్వీనర్, ఓబీసీ మోర్చా నాయకులు కిదాల ధినేష్



జహీరాబాద్, జూన్ 23(ప్రజా జ్యోతి న్యూస్) డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ సందర్భంగా మంగళవారం మొగల్‌పురా డివిజన్‌లోని గజానన్ వ్యాయామశాలలో చార్మినార్ అసెంబ్లీ కో-కన్వీనర్, ఓబీసీ మోర్చా నాయకులు కిదాల ధినేష్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల నాటడం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్ హాజరయ్యారు. అలాగే పి.వెంకటేష్, మోహన్ గౌడ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాసం సురేందర్, కుమార్, పల్లె వీరమణి, పద్మ, కరంజయ్య, సంఘ ప్రకాష్, మంజుల, పద్మ గౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ గారి సేవలను స్మరించు కుంటూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.

## జర్నలిస్టులపై దాడులు ఎక్కడ జరిగిన కఠిన చర్యలు తీసుకోవాలి.

ప్రెస్ క్లబ్ నాయకులు తాసిల్దార్ కు వినతిపత్రం.



అల్లాదుర్గం జూన్ 23 (ప్రజాజ్యోతి)అల్లాదుర్గం.. నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు ఎక్కడ జరిగిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం అల్లాదుర్గం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఘుపతి ఆధ్వర్యంలో తాసిల్దార్ మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసిన మెదక్ జిల్లా నార్సింగ్ మండల మన తెలంగాణ విలేకరి రాఘవేందర్ పై దాడిని టి యు డబ్ల్యు జె యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ స్థలంలో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నారని వార్త ప్రచురించిన రిపోర్టర్ రాఘవేందర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే (ఐజేయు) నాయకులు వీరేందర్( సాక్షి) రమేష్( ఆంధ్రజ్యోతి,) వెంకట్ రామ్ ( నమస్తే తెలంగాణ), కృష్ణ (మన తెలంగాణ), శేఖర్ ( జనం సాక్షి) నరేష్ (దిశ), రాజు (ప్రజా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నిర్వహణ నియమాలపై అవగాహన కల్పించిన మండల అధికారులు!!

**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23:** శివ్వంపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ లో ఎస్డబ్ల్యూఎం లో భాగంగా 4రకాల చెత్త నిర్వహణ నియమాలు– 2026 ప్రకారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుండి గ్రామపంచాయతీ ట్రాక్టర్కు ఇచ్చే చెత్తను నాలుగు రకాలుగా విభజించి,అనగా గ్రీన్ బుట్టలో తడి చెత్తకూరగాయలు వ్యర్ధాలు,ఆహార వ్యర్ధాలు,తినే వస్తువులు ఏవైనా మిగిలిపోయినవి, భుమి లో కరిగేటివి,కుళ్లిపోఏటివి మొదలగునవి.నీలి రంగు బుట్ట తో పొడి వ్యర్ధాలుప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ బాటిల్స్ అట్టముక్కలు పుస్తకాలు బట్ట ముక్కలు గాజు సీసాలు ఇనుప వస్తువులు మొదలగునవి ఎరుపు రంగు బుట్ట తో శానిటరీ చెత్తడయాపర్లు.సానిటరీ నాప్కిన్స్.మెడికల్ వాడిన వస్తువులు పేపర్ తో చుట్టి ఇచెట్టు మొదలగునవి.నలుపు రంగు బుట్ట తో ప్రత్యేక/హనికరబల్బులు.బ్యాటరీలు.మందులు.ఈ–వేస్ట్.పేయింట్లు.ఇతర హానకర పదార్థాలుపైవిధంగా నాలుగు రకాలుగా వేరు చేసిన చెత్తను గ్రామపంచాయతీ ట్రాక్టర్ సిబ్బందికి ఇచ్చినచో వారు అట్టి వాటిని సిగ్రిగేషన్ షెడ్ వద్దకు తరలించి అట్టి వాటిని వేరు వేరు గా నిర్వహించుటకు వీలుపడునని గ్రామాల లో కుడా పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని అందరు కూడా పై పద్ధతులు అనుసరిస్తూ గ్రామపంచాయతీకి సహకరిస్తే గ్రామ ప్రజలు



ఆరోగ్యవంతంగా మరియు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉండుటకు వీలుపడునని ఇట్టి అవగాహన సదస్సులో వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్,డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్ బాబు,ఎంపీడీవో లక్ష్మమ్మ ,ఎం పి ఓ తిరుపతిరెడ్డి,ఏపీఎం పెంటాగౌడ్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఐకెపి సిసి లు నరసింహ గౌడ్,పంచాయతీ కార్యదర్శి రమాదేవి,అంగన్వాడి టీచర్ వివో లు,గ్రామ నాయకులు,మహిళా సంఘాల మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టి జి ఐ సి పారిశ్రామిక వాడలో ఉన్న వైన్ షాప్ తో ముప్పు.?.

– కళ్ళకల్ గ్రామ శివారులో ఉన్న పారిశ్రామికవాడలో ఉన్న వైన్ షాప్ తో సామాన్య ప్రజలకు నెల జీతం ఖాళీ




**మనోహరాబాద్, జోన్ 23 ( ప్రజా జ్యోతి )** మండలంలోని టీజీఐసీ పారిశ్రామిక వాడలో వైన్ షాప్ వల్ల సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు ఎదుర్కోవాల్సి వస్తుంది . ఇది ఇలాగే ఉంటే రోజు రికార్డ్ డొక్కాడని కూలీలుగా పని చేసుకుని కాస్త సేద తీరితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికి పదివేల రూపాయలు పెనాల్టీ చెల్లించడంతో మేము అవస్థలు పడుతున్నామని పరిశ్రమల్లో పనిచేసే వారు కార్మికులు ఇటు వైన్ షాప్ పై అట అధికారులపై మండిపడుతున్నారు. టి జి ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో వైన్ షాప్ కు ఎవరు అనుమతి ఇచ్చారు భూమి ఎవరిది అది నిగ్గు తేల్చకుండా తేల్చాలని పరిశ్రమలలో పనిచేసే కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. వేలాది రూపాయలు కిరాయి చెల్లిస్తూ అద్దెల ఇండ్లలో ఉంటున్నామని అయినా కూడా మాకు తిప్పలు తప్పడం లేదని ఇటు వైన్స్ షాప్ ప్రాబ్లమా అటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించే అధికారుల ప్రాబ్లం అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రోజువారీగా కూలి చేసుకొని రాత్రి అయింది అంటే ఊర్లోకి పోవాలంటే భయం ఏర్పడుతుందని కార్మికులు మీడియాతో తెలిపారు. ముప్పిరెడ్డిపల్లి కొండాపూర్ చౌరస్తాలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పాల్గొని ఆపడంతో మేము రోజు కూలి చేసుకోవాలా వద్దా అన్న అంశంపై భయాందోళన గురవుతున్నారు మద్యం సేవించకున్నా మా బైకుల ఆపి విచారణ చేయడం ఏందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి వైన్ షాప్ ను తొలగించాలి లేదంటే మా గ్రామాలకు రాకుండా అడ్డుకట్టలు మీరే చేయాలని పలువురు కోరుతున్నారు.

## భక్తి పారవశ్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు..

గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు..

ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, బోనాల ఊరేగింపుతో సందడి..

భక్తులతో కిటకిటలాడిన ఎల్లమ్మ ఆలయం..



**పెద్ద శంకరంపేట: ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించడంతో పాటు ఒడిబియ్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం బోనాల ఊరేగింపు పురవీధుల గుండా భక్తిశ్రద్ధల మధ్య సాగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పు వాయిద్యాలు, జైజైధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో విగ్రం వేణుగోపాల్ గౌడ్, విగ్రం సుభాష్ గౌడ్, విగ్రం గంగాధర్ గౌడ్, విగ్రం రాజన్ గౌడ్, ఎర్ర పోచ గౌడ్, రాజు గౌడ్, ఎర్ర రవి గౌడ్, ఇస్మాయిల్ సత్యనారాయణ, విగ్రం ప్రభాకర్ గౌడ్, విగ్రం ప్రవీణ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, సతీష్ గౌడ్, జనార్దన్ గౌడ్, ముస్లాపూర్ శ్రీనివాస్ గౌడ్తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు....

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

రేగోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ నిర్వహణ



**రేగోడు, ప్రజాజ్యోతి జూన్ 23:** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని రేగోడు ఎస్సై పోచయ్య సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రేగోడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు స్పోర్ట్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పోచయ్య మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వారు 1908 నంబర్కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే విద్యార్థులకు చట్టాలపై అవగాహన, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు, వ్యసనాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టాల పట్ల అవగాహన పెంపొందిస్తే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామసభలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్పై అవగాహన



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూన్ 23:** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే లక్ష్యంతో అనర్హుల పేర్లను తొలగించి అర్హులైన పౌరులను జాబితాలో చేర్చనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఇంటికి బీఎల్ఓలు దరఖాస్తు ఫారాలను అందజేస్తారని, ఓటర్లు స్వయంగా వివరాలు నమోదు చేసి సంతకం చేసి బీఎల్ఓలకు అందించాలని సూచించారు.ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సంతోష్, జీపీఓ విజయలక్ష్మి, బీఎల్ఓ సంతోష్, పాలకవర్గ సభ్యులు జిన్న కృష్ణ, చక్కిళ్ల రేఖ, అంగన్వాడీ టీచర్లు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి రాఘవేంద్రపై దాడి దారుణం

**దోషులను వెంటనే అరెస్టు చేయాలి**

**శివ్వంపేట మండల జర్నలిస్టులు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23:** మెదక్ జిల్లా నార్సింగి మండలంలో 'మన తెలంగాణ' దినపత్రిక విలేకరి రాఘవేంద్రపై జరిగిన దాడిని శివ్వంపేట మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి సేవలందిస్తున్న పాత్రికేయులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజీపేట నాగేష్ మాట్లాడుతూ, ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకెళ్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత ఖండనీయమని అన్నారు. వార్తా సేకరణలో భాగంగా తన విధులను నిర్వర్తిస్తున్న విలేకరి రాఘవేంద్రపై దాడి జరగడం బాధాకరమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇటువంటి ఘటనలను సమాజం సహించదని, ప్రజల గొంతుకగా పనిచేస్తున్న పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు కేవలం వ్యక్తులపై జరిగిన దాడులు కాదని, అవి ప్రజాస్వామ్య వ్యవస్థపై జరిగిన దాడులుగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న మీడియా ప్రతినిధులను బెదిరించే ప్రయత్నాలను జర్నలిస్టు లోకం ఏకతాటిపై నిలిచి తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికా రంగం కీలక పాత్ర పోషిస్తోందని, మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విలేకరులు నర్సింలు గౌడ్, బాలు నాయక్, రాజీపేట శ్రీకాంత్, ఖదీర్, సాని ఆనంద్, పద్మాచారి, దొడ్ల సంతోష్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుపై దాడి ఖండనీయం
# నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన అంశంపై వార్త ప్రచురించిన మన తెలంగాణ విలేకరి శ్రీ రాఘవేందర్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలు, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పలువురు పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు జర్నలిస్టుల్లో భయాందోళనలు కలిగించే ప్రమాదం ఉందన్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో జర్నలిస్టుల భద్రతకు తగిన చర్యలు చేపట్టి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను ఏ రూపంలోనూ సహించబోమని, మీడియా



స్వేచ్ఛను పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రేగోడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శంకర్ గౌడ్ పేర్కొన్నారు

## సర్-2026 జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందే..

**హైద్రాబాద్ :** సర్-2026 (ప్రత్యేక సమగ్రసవరణ(సర్)జాబితాలో మీ పేరు ఉండాలంటే ఎన్యుమరేషన్ ఫారం తప్పకుండా నింపాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. ఏళ్లుగా ఓటేస్తున్నామంటే అలా కుదరదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా ఇలా చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి(డీఈవో), జీహెచ్?ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఈ నెల 25 నుంచి హైదరబాద్ మహానగరంలో ఓటరు పత్రాల పంపిణీ మొదలవుతుందని, జులై 24న ముగుస్తుందని తెలిపారు. నెలరోజులపాటు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు నింపినవారి వివరాలతో మాత్రమే ముసాయిదా ఓటరు జాబితా తయారవుతుంది. ముసాయిదాలోని ఓట్లపై నెల రోజుల పాటు ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామన్న ఆయన ఆయా ఓటర్లకు నోటీసులు ఇస్తామని చెప్పారు. ఓటరు తగు పత్రాలను అందజేస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు.

**గుర్తింపు కార్డుల అవసరం లేదు**

అక్టోబరు 1, 2026న తుది ఓటరుజాబితా ముద్రిస్తామని, ముసాయిదా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటికి వచ్చిన సమయానికి తాళం వేసి ఉంటే తలుపు, కిటికీల నుంచి పత్రాలను లోపలికి వేస్తారని పేర్కొన్నారు. వాటిలో వివరాలు నింపి సిద్ధంగా ఉంచుకోవాలన్న ఆయన మరో రోజు బీఎల్వో వచ్చి పత్రాలను తీసుకుంటారని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలతో ఎలాంటి గుర్తింపు కార్డులను ఇవ్వాల్సిన అవసరం లేదు.

**జాబితాలో పేరు లేకుంటే?**

ఎన్యుమరేషన్ పత్రాన్ని అధికారులు ఇవ్వరు. వారు ఓటరుగా నమోదయ్యేందుకు ఎప్పటిలాగే ఫారం-6 నింపాల్సి ఉంటుంది. వారికి సర్-2026 సర్వేతో ఎటువంటి సంబంధం ఉండదు. ఇటీవల ఎన్నికల్లో ఓటు వేసిన నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఇల్లు మారిన ఓటర్లకు కూడా ఎన్యుమరేషన్ పత్రం ఇచ్చేది ఉండదు. ప్రస్తుత ఓటరు గుర్తింపు కార్డులోని అడ్రస్?లోనే సదరు వ్యక్తులు ఎన్యుమరేషన్ ఫారం అందుకోవాలి. ఆ చిరునామాతోనే వివరాలను నింపి ఇవ్వాలి. హైదరాబాద్ నగరంలో వివిధ రాష్ట్రాల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఇంగ్లీష్?లో ముద్రించిన ఎన్యుమరేషన్ పత్రాన్ని పంపిణీ చేస్తున్నారు.

## గూడూరు శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవం వైభవంగా ప్రారంభం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 23;** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురుపీఠం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,కలియుగ దత్తావతారుల గురుపరంపర విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. శ్రీ వేదవ్యాస మహర్షి,శ్రీదక్షిణామూర్తి, శ్రీ ఆదిశంకరాచార్యులు,శ్రీ గజానన మహారాజ్,శ్రీ వాసుదేవానంద సరస్వతి, శ్రీ సాయినాథ మహారాజ్,శ్రీ కృష్ణతులసి,శ్రీ సమర్థ రామదాసు,శ్రీధర మహారాజ్ విగ్రహాలతో పాటు పంచవటి వృక్షాలు,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా దేవాలయ పురోహితులు శాస్త్రుల వామన్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ గురుపీఠం ఫౌండర్,ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని శివకుమార్ గౌడ్ దంపతులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉదయం సంకల్పం,మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్ వరణం,పంచగవ్య ప్రాశనం,నవగ్రహ--వాస్తు మండప ప్రతిష్ఠ,ప్రధాన దేవతా మండపం,సర్వతోభద్ర మండప స్థాపన కార్యక్రమాలు జరిగాయి. అనంతరం దత్తాత్రేయ స్వామి, సాయిబాబా మూలమంత్ర హోమాలు,నవగ్రహ హోమం,వాస్తు హోమం,సర్వతోభద్ర మండప హోమాలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోష మహాపూజ,విశేష హారతి,మంత్రపుష్పం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వార్షికోత్సవ సందర్భంగా శ్రీ గురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. గురుభక్తి,సనాతన ధర్మ ప్రచారం,ఆధ్యాత్మిక చైతన్య విస్తరణ లక్ష్యంగా ఏర్పాటైన ఈ గురుపీఠం ప్రాంతంలో ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,వై.రాజారమణ గౌడ్, పబ్బ మహేష్ గుప్తా,మారెళ్ల మోహన్‌రావు,నోముల హనుమంతు,రాజ్యం బిక్షపతి,శాస్త్రుల వామన్ శర్మ,శ్రీహర్ష శర్మ,నటరాజ్ శర్మ, గ్రామ సర్పంచ్‌తో పాటు పలు గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

## ఏసీబీ చేతిలో అవినీతి తిమింగళం

**హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటను యాంటీ కరప్షన్ బ్యూరో మరింత ఉధృతం చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారంతో నిజామాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మల్లా రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయం ఏకకాలంలో మెరుపు దాడులు ప్రారంభించారు. మల్లా రెడ్డి అక్రమాస్తుల గుట్టు రట్టు చేసేందుకు ఏసీబీ ఏకంగా 11 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. హైదరాబాద్‌లోని మాచ బొల్లారంలో ఉన్న ఆయన నివాసంతో పాటు నిజామాబాద్‌లోని ఆయన కార్యాలయం, నివాసాలపై అధికారులు విరుచుకుపడ్డారు.